# వడ్డీలేని రుణాలతో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం

## మహిళలకు యేడాదికి రూ.20వేల కోట్లు వడ్డీలేని రుణాలు

### 10వేల ఎకరాలు అసైన్డ్ భూములు ఆక్రమించి అమ్ముకున్న బిఆర్ఎస్ పాలకులు

### గాంధీభవన్‌లో ఇందిరాగాంధీ జయంతి నివాళులు

### మీడియా సమావేశంలో మాట్లాడిన డిప్యూటీసిఎం భట్టి

**హైదరాబాద్, నవంబరు 16, ప్రభాతవార్త:** మహిళలు ఆర్థికస్వావలంభన చెందడానికి ఏడాదికి 20వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలుగా ఇస్తున్నామని, దీనితో స్వయం ఉపాధి పొందడమే కాకుండా వారిని వ్యాపాం వేత్తలుగా తీర్చిదిద్దుతామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆశాభావం వ్యక్తంచేశారు. గాంధీభవన్‌లో మంగళవారం ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ మంత్రి గీతారెడ్డి, ఎంపి అనిల్‌యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటంకు పూలమా వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశచరిత్రపై అవగాహన లేని వాళ్ళు కావాలని ఇందిరాగాంధీ చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దేశాన్ని విభజించి లబ్ధిపొందాలని కోరుకొనేవారు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భట్టి విమర్శించారు. ప్రపంచస్థాయిలో భారత కీర్తిపతాక నిలబడిందంటే అందులో ఇందిరాగాంధీ పాత్ర చాలా కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. దేశ ప్రజలందరికి సమానత్వం కల్పించాలని భూసంస్కరణలు బ్యాంకుల జాతీయకరణ రాజభరణాలరద్దు 20 సూత్రాల పథకం అమలుతో సమసమాజానికి పునాదులు వేసిన ప్రధాని ఇందిరాగాంధీ అని ఆయన కీర్తించారు. విదేవివిధానంలో ఔనత్యాన్ని తీసుకొచ్చ ప్రపంచంలో భారతదేశాన్ని గొప్పగా నిలబెట్టిన ప్రధాని ఇందిరాగాంధీ అని ఆయన అన్నారు. రాష్ట్రంలో 24లక్షల ఎరాల్లో అసైన్డ్ భూములను గత ప్రభుత్వం లాక్కొందని అందులో 10వేల ఎకరాల భూమి హైదరాబాద్ పరిసరప్రాంతాల్లోనిదే అని ఆయన తెలిపారు. అభివృద్ధి జరుగాలనే ఆలోచనతో సిఎం రేవంత్‌రెడ్డిఉంటే హింసను ప్రేరేపించి దాడులు చేయాలనే ఆలోచనతో ప్రధాన ప్రతిపక్షం ఉందని భట్టి విమర్శించారు.

# అంగరంగ వైభవంగా కాళోజి కళాక్షేత్రం ప్రారంభం

## ప్రజాకవి నిలువెత్తు కాంస్యవిగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి

## 4,601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

## కాళోజిపై నిర్మించిన లఘుచిత్రాన్ని వీక్షించిన రేవంత్‌రెడ్డి



**ప్రభాతవార్త బాలసముద్రం, నవంబరు 19 :** అద్భుతం ఆవిష్కృతమైంది కలలు కళాకారులకు పుట్టినిల్లుగా పేరుగాంచిన ఓరుగల్లు కళామతల్లి శిఖలో మరో మణిహారం తొడిగారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. జిల్లా ప్రజలు కళాకారులు కళాభిమానులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాళోజి కళాక్షేత్రం మంగళవారంముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అంతకుముందు పోలీసు గౌరవ వందనాన్ని ముఖ్య మంత్రి స్వీకరించారు. ముఖ్యమంత్రి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి హనుమకొండ కూడా గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 2.30 కి చేరుకున్నారు. అక్కడ నుండి నేరుగా కాళోజి కళాక్షేత్రానికి చేరుకొని ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క తో కలిసి ముందుగా ప్రముఖ కవి కాళోజి నారాయణరావు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

అనంతరం హనుమకొండ వరంగల్ జిల్లాలకు సంబంధించిన 4601.15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపణలు ప్రారంభోత్స వాలు ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన స్క్రీన్ ద్వారా చేశారు. అనంతరం కలాక్షేత్ర భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అక్కడ నుండి నేరుగా కాళోజీ కళాక్షేత్ర భవన క్రింది అంతస్తులో కాలోజి నారాయణరావు వ్యక్తిగత జీవితంలోని ప్రత్యేక క్షణాలను ప్రతిబింబించే ఫోటోలు, పురస్కారాలు, వ్యక్తిగత వస్తువులు ప్రదర్శించిన ఆర్ట్ గ్యాలరీని సందర్శించారు. ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ ని ముఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కాళోజి ఫౌండేషన్ ప్రతినిధులు వీఆర్ విద్యార్థి, పొట్లపల్లి శ్రీనివాస్ రావులు ముఖ్యమంత్రికి కాళోజి జీవితం అక్కడి వస్తువుల గురించి వివరించగా ముఖ్యమంత్రి ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఆడిటోరియం లో కాళోజి జీవిత విశేషాలతో నిర్మించిన లఘు చిత్రాన్ని కాళోజి ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి విక్షించారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత అంపషయ్య నవీన్ ట్రస్ట్ సభ్యులు ముఖ్యమంత్రికి పుష్పగుచం అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆడిటోరియం బయట ఇందిరా ఫెలో షిప్ సభ్యులు, స్థానికి పార్టీ ప్రజా ప్రతినిధులను ముఖ్యమంత్రి కలిశారు. అక్కడ నుండి నేరుగు ఆర్ట్స్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మధ్యాహ్నం 3.35 ని బయలుదేరారు.




ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గిరిజన శాఖ మంత్రి ధనసరి అనసూయ, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రవాణా, బీసీ వెల్ఫేర్పొన్నం ప్రభాకర్, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ రాజకీయ సలహాదారు కె. కేశవరావు, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్ రెడ్డి, ఎంపీలు బలరాం నాయక్, డాక్టర్ కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మధుసూధనాచారి, గ్రేటర్ వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, రేవురి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, కూడా చైర్మన్ ఇనుగాలా వెంకట్రాంరెడ్డి, ఎంఏ యుడి ప్రిన్సిపాల్ సెక్రెటరీ దానా కిషోర్, రోడ్ల భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి దాసరి హరిచందన, సమాచార శాఖ కమిషనర్ డాక్టర్ హరీష్, విద్యాశాఖ డైరెక్టర్ నర్సింహారెడ్డి, వరంగల్, హన్మకొండ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ప్రావీణ్య, కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడేలు ఇతర ప్రజాప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం శ్రవణ్‌రావు పిటిషన్ దాఖలు

## ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక మలుపు

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మొదటి నుంచి పోలీసుల విచారణకు హాజరుకాకుండా అమెరికాకు పారిపోయిన శ్రవణ్‌రావు కోసం నాంపల్లి కోర్టు నాన్‌బెయిల్ వారంట్ జారీ చేయడం తెలిసిందే. అమెరికాలో రహస్యంగా వున్న శ్రవణ్‌రావును భారత్ రప్పించేందుకు పోలీసులు ఎనిమిది నెలలుగా చేస్తున్న ప్రయత్నాలు ఇప్పటివరకు ఓ కొలిక్కి రాలేదు. అమెరికాలోనే వున్న ఈ కేసుకు సంబంధించిన మొదటి ముద్దాయి ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పలు సందర్భాల్లో పోలీసులతో మాట్లాడిన ఉదంతాలు వుండగా శ్రవణ్‌రావు మాత్రం తన ఆచూకీని కూడా తెలియ నివ్వలేదు. దీంతో అమెరికాలో వున్న శ్రవణ్‌రావును అరెస్టు చేసేందుకు ఓవైపు నాంపల్లి కోర్టు నుంచి నాన్‌బెయిలబుల్ వారంట్ జారీ చేయించిన పోలీసులు ఇదే సమయంలో ఇంటర్‌పోల్ సహాయంతో రెడ్ కార్నర్ నోటీసు జారీచేసే ప్రయత్నం కూడా వేగవంతం చేశారు. ఇవన్నీ ఓవైపు కొనసాగుతున్నవేళ శ్రవణ్‌కుమార్ తరపున ఆయన న్యాయవాది అనూహ్యంగా హైకోర్టులో మంగళవారం ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో తన క్లయింట్ అమాయకుడని, అన్యాయంగా కేసులో ఇరికించారని, పోలీసులు అరెస్టు చేయకుండా ఉండేలా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని శ్రవణ్‌కుమార్ తరపు న్యాయవాది తన పిటిషన్‌లో కోరారు. దీనిపై విచారించిన హైకోర్టు పోలీసులకు కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీచేసి విచారణను వాయిదా వేసింది.

# అమోయ్‌కుమార్ తర్వాత కెసిఆర్, కెటిఆర్, హరీశ్‌రావులను విచారించనున్న ఇడి!

## ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**హైదరాబాద్ నవంబరు 19, ప్రభాతవార్త:** ఐఎఎస్ అమోయ్ కుమార్ ను విచారిస్తున్న ఇడి త్వరలోనే కేసీఆర్, కేటిఆర్ హరీశ్‌రావులను విచారి స్తుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేమల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్ వద్ద ఆయన మంగళవారం మాట్లాడుతూ కేటీఆర్ జైల్ కు పోవడం ఖాయమనే సీఎం రేవంత్ రెడ్డి ని బాధనాం చేయాలని చేస్తుండు అని ఆరోపించారు. కేసీఆర్, కేటీఆర్‌ల చిట్టా అంతా నా దగ్గర ఉంది. త్వరలో వాళ్ల చిట్టా అంతా బయటపెడతా అని ఆయన హెచ్చరించారు. కేటిఆర్ బుద్ధిమంతులమని ఢిల్లీలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ ను కలిశారని అని ఎద్దేవా చేశారు. మీరు బుద్ధిమంతులు కాదు లుచ్చా మంతులు అని దూషించారు. లగచర్లకు నకిలీ రైతులను పంపి అధికా రులపై దాడులు చేయించారని ఆరోపించారు. రేవంత్‌రెడ్డికి మంచి పేరు వస్తే పుట్టగతులు ఉండవని దాడులు చేయించారు అని ఆరోపించారు. మీరు 4 లక్షల ఎనిమిది వేల 90 ఎకరాల దళితుల, గిజరిజ భూములు తీసుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. మల్లన్నసాగర్ భూములు గుంజుకున్న దాంట్లో హరీశ్‌రావు, కేటిఆర్ ఉన్నారు కదా! కేటీఆర్ రాష్ట్రాన్ని వెలిగించినట్లు మాట్లాడారు.. మీరు రాష్ట్రాన్ని వెలిగించలేదు నిండా ముంచారని ఆయన విమర్శించారు. ఢిల్లీలో దళిత, గిరిజన రైతులతో మాట్లాడిస్తే బాగుండేది అని ఆయన అన్నారు. దమ్ము ధైర్యం ఉంటే అమరవీరుల స్తూపం దగ్గర కూర్చొని తెలంగాణ ప్రజలకు చెపుదామా మీ బండారం ఏంటో తెలుద్దామా? కేసీఆర్ పది సంవత్స రాలు ప్రజాస్వామ్యాన్ని ఖూని చేశారు. కేసీఆర్ ఇందిరాగాంధీ ఇచ్చిన అసైన్డ్ భూములను కూడా గుంజుకున్నారు. నన్ను గెలిపిస్తే 12 వేల ఎకరాలు రావని పది ఇవిఎం మిషన్లు పని చేయట్లేదని 310 ఓట్లతో నన్ను ఓడగొట్టారు. కాంగ్రెస్ రైతుల భూములను బలవంతంగా గుంజు కోదు. ముఖ్యమంత్రి టైం అడిగితే బీజేపీ టైం ఇవ్వదు కేటిఆర్‌కు ఎందుకు టైం ఇస్తుంది కేటిఆర్ జైల్‌కు పోవాల్సిందికానీ కేంద్రమంత్రి కాళ్లమీదపడి అరెస్ట్ ఆపమని ప్రాధేయపడ్డాడు అని ఆయన వివరించారు.



# లగచర్లలో అధికారులపై దాడి ఘటన కుట్రదారులపై కఠినచర్యలకు ఆదేశించండి

## గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు ఉద్యోగ సంఘాల జెఎసి వినతి

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా లగచర్లలో ప్రభుత్వ అధికారులపై రైతుల మాటున దాడి చేసిన దోషులు, దాడికి ప్రేరేపించిన కుట్రదారులపై కఠిన చర్యలకు ఆదేశించాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను తెలంగాణ ఉద్యోగుల జెఎసి నేతలు కోరారు. జెఎసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో మంగళవారం జెఎసి నేతలు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. లగచర్ల ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను గవర్నర్‌కు వివరించారు. రైతుల మాటున కొందరు దుండగులు అధికారులపై దాడికి పాల్పడటం రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలపై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకూ విస్తరించే ప్రమాదం ఉందనే ఆందోళన ఉద్యోగుల్లో నెలకొని ఉందన్నారు. ఈ నేపథ్యంలో రైతుల మాటున అధికారులపై దాడికి పాల్పడ్డ దుండగులపై కఠిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలనీ, అలాగే, రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు భద్రత కోసం వారు సురక్షిత వాతావరణంలో స్వేచ్ఛగా విధులు నిర్వర్తించే పరిస్థితులు కల్పించేలా అధికార వర్గాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జేఏసీ నాయకులు విన్నవించిన ప్రతీ అంశాన్ని సావధానంగా విన్న గవర్నర్ తదుపరి చర్యలకు సంబంధించిన అంశాలపై సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో జెఎసి నాయకులు డా.నిర్మల. కుమారస్వామి, రామ కృష్ణ, రాములు, రమేష్, దర్శన్, పూల్‌సింగ్, మహిపాల్ రెడ్డి, అంజయ్య, రాబర్ట్ పాల్గొన్నారు.

# సిబిఎస్ఇ పరీక్షలపై సోషల్‌మీడియా ప్రచారం నమ్మవద్దు

## బోర్డు స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, నవంబరు 19:** వచ్చే యేడాది జరుగనున్న 10, 12వ తరగతుల బోర్డు పరీక్షలకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ప్రచారంపై సిబిఎస్ఇ స్పందించింది. 2025లో 10, 12 తరగతులకు నిర్వహించే బోర్డు పరీక్షల్లో 15 శాతం సిలబస్ తగ్గించడం, ఎంపిక చేసిన పలు సబ్జెక్టుల్లో ఓపెన్ బుక్ పరీక్షలు నిర్వహించబోతున్నారంటూ వస్తోన్న వార్తల్ని బోర్డు కొట్టిపారేసింది. ఇలాంటి ప్రచారం పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులు, ఉపాధ్యాయులకు హెచ్చరికలు జారీ చేసింది. వచ్చే యేడాది నిర్వహించే పరీక్షల విధానంలో సిబిఎస్ఇ అలాంటి మార్పులేమీ చేయలేదని ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. 2025 బోర్డు పరీక్షలకు సంబంధించి తాము అలాంటి నోటిఫికేషన్ ఏదీ విడుదల చేయలేదని క్లారిటీ ఇచ్చింది. ఈ పరీక్షలకు సంబంధించి ఏదైనా సమాచారం ఉంటే తమ అధికారిక వెబ్‌సైట్‌లోనే వెల్లడిస్తామని తెలిపింది. అందువల్ల తప్పుదోవ పట్టించే ఇలాంటి సమాచారాన్ని నమ్మవద్దని సూచించింది. ఇదిలా ఉండగా సిబిఎస్ఇ 10, 12వ తరగతి పరీక్షలకు సంబంధించిన డేట్‌షీట్లను త్వరలోనే బోర్డు విడుదలచేయనుంది. సాధారణంగా నవంబర్ నాటికి ఈ పరీక్షల షెడ్యూల్‌ను ప్రకటిస్తుంటారు. గత ట్రెండ్స్ బట్టి చూస్తే ఈసారి కూడా ఫిబ్రవరి 15నుంచే సిబిఎస్ఇ బోర్డు పరీక్షలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# ఇంటి భోజనం.. ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలి

## పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 19:** బిఆర్ఎస్ నేత, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. చర్లపల్లి జైలులో ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలన్న పిటిషన్‌పై హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. ఈ మేరకు తోటి ఖైదీలతో కాకుండా నరేందర్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని జైలు సూపరింటెండెంట్‌కు హైకోర్టు ఆదేశించింది. అంతేకాకుండా నరేందర్‌రెడ్డికి ఇంటి భోజనం అందించేలా అనుమతించాలని స్పష్టం చేసింది. నాలుగు రోజుల క్రితం చర్లపల్లి జైలులో తనను ప్రత్యేక బ్యారక్‌లో ఉంచాలంటూ పట్నం నరేందర్‌రెడ్డి హౌజ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆయన తరఫు న్యాయవాది కోర్టు రిజిస్ట్రీకి పిటిషన్‌ను సమర్పించారు. నేరస్థులు ఉండే బ్యారక్‌లో పట్నం నరేందర్ రెడ్డిని ఉంచారని పిటిషన్‌లో తెలిపారు. నరేందర్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఏర్పాటు చేయాలని ఆయన తరఫు న్యాయవాది హౌజ్‌మోషన్ పిటిషన్‌లో కోరారు. తొలుత పిటిషన్‌ను హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలించి తిరస్కరించారు. తాజాగా నరేందర్‌రెడ్డికి ప్రత్యేక బ్యారక్ ఇవ్వాలని న్యాయస్థానం జైలు సూపరింటెండెంట్‌కు ఆదేశాలిచ్చింది. కాగా మరోవైపు తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. తన న్యాయవాదుల ద్వారా కోర్టుకు అఫిడవిట్ పంపించారు. బిఆర్ పార్క్ వద్ద వాకింగ్ చేస్తున్న తనను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోని వికారాబాద్ జిల్లా డిటిసికి తీసుకెళ్లారని పట్నం నరేందర్‌రెడ్డి కోర్టుకు పంపించిన అఫిడవిట్‌లో తెలిపారు. ఆ సమయంలో పోలీసులు తన స్టేట్‌మెంట్ అసలు తీసుకోలేదని చెప్పారు.

కేవలం కోర్టులో హాజరుపరిచే 10 నిమిషాల ముందే కొన్ని పేపర్లపై తన సంతకాలు తీసుకున్నారని పట్నం నరేందర్‌రెడ్డి అఫిడవిట్‌లో వివరించారు. అరెస్టుకు ముందు తనకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని, అక్రమంగా ఈ దాడి కేసులో తనను ఇరికించారని అన్నారు. తన వాంగ్మూలాన్ని పరిగణనలోకి తీసుకొని విచారణ చేయాలని అఫిడవిట్‌లో కోరారు.

# గంజాయి అమ్మకాలు, రవాణాపై ఎక్సైజ్ శాఖ గట్టి నిఘా

## రికార్డు స్థాయిలో రూ.37 కోట్ల విలువైన మాదకద్రవ్యాలు దగ్ధం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త :** తెలంగాణలో గంజాయి అమ్మకాలు, రవాణాపై ఎక్సైజ్ శాఖ గట్టి నిఘా పెట్టింది. దాడుల్లో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను పట్టుకోవడంపై నిఘా పెట్టిన ఎక్సైజ్ యంత్రాంగం దాడుల్లో పట్టుబడిన రూ.37 కోట్ల విలువైనే డ్రగ్స్, గంజాయిని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు కాల్చివేశారు. రాష్ట్రంలోని 15 జిల్లాల్లో నమోదైన 1030 కేసుల్లో రూ.37 కోట్ల విలువ చేసే గంజాయిని డ్రగ్స్‌ను కాల్చివేశారు. ప్రధానంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ మొత్తంలో కాల్చి వేశారు. ఇప్పటి వరకు తెలంగాణలోని 15 జిల్లాల్లో 847 గంజాయి మొక్కలను, 24,690 కేజీల గంజాయిని, 172 కేజీల హషీష్ ఆయిల్‌ను, 4 కేజీల గంజాయి, చాక్లెట్లను, 223 కేజీల ఆల్ఫ్రాజోలంను, డైజోపామ్ 106 కేజీలను దహనం చేశారు. తెలంగాణలోని 15 జిల్లాలలో ఇప్పటికే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన గంజాయి, డ్రగ్స్‌ను గత రెండు రోజుల నుంచి డిస్పోజల్ చేస్తున్నారు. ఇంకా ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో 750 గంజాయి మొక్కలు, 1,750 కిలోల గంజాయి, 160 కేజీల హషీష్ ఆయిల్, వంద గ్రాముల ఎండిఎంఎ, 150 కిలోల మేర ఆల్ఫాజోలం నిల్వ ఉంది. వీటిని కూడా ఈ నెలలో డిస్పోజ్ చేసేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు వెల్లడించారు.

**త్వరితగతిన డ్రగ్స్‌ను దహనం చేయిస్తాం : కమలాసన్‌రెడ్డి**

ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలో చాలా కేసుల్లో పట్టుబడిన డ్రగ్స్‌ను, గాంజాను డిస్పోజ్ చేయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు ఆ మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి వెల్లడించారు.

ఇంకా కొంతమేర డ్రగ్స్‌ను డిస్పోజ్ చేయాల్సి ఉందనీ, డిస్పోజల్‌తోపాటు గాంజా, డ్రగ్స్ రవాణా అమ్మకాలను అరికట్టడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు.

**హరికిరణ్‌తో ఉద్యోగ సంఘం నేతల భేటీ**

కొత్త ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ చెవ్వూరు హరికిరణ్‌ను బేవరేజెస్ కార్పొరేషన్ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ హరికిరణ్‌ను సన్మానించారు. హరికిరణ్‌ను కలిసిన వారిలో ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షుడు సతీష్, సురేందర్, హన్మంతు, మల్లికార్జున్, విష్ణుప్రియ, రేణుక తదిదరులు ఉన్నారు.

# పిల్లర్లు బయటకు వచ్చి పక్కకు ఒరిగిన ఐదంతస్తుల భవనం

## గచ్చిబౌలిలో అక్రమ నిర్మాణాలు తెచ్చిన ప్రమాదం

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 19, ప్రభాతవార్త:** ఐటి కారిడార్ పరిధిలోని గచ్చిబౌలిలో అక్రమ నిర్మాణాలు ప్రమాదాలకు కారణం అవుతున్నాయి. గచ్చిబౌలిలో ఓ నిర్మాణదారుడు కనీస ప్రమాణాలు పాటించకుండా బహుళ అంతస్థుల నిర్మాణం కోసం సెల్లార్ తవ్వడం చుట్టు ప్రక్కల భవనాలను ప్రమాదంలో పడవేసింది. ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా సెల్లార్ తవ్వకం చేపట్టడంతో పక్కనే ఉన్న ఐదంతస్థుల భవనం పిల్లర్లు బయటకు వచ్చి భవనం ఓ వైపుకు ఒరిగిపోయింది. ఏ క్షణంలో భవనం కూలుతుందో తెలియక స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.



ఇప్పటికే అధికారులు సంఘటనా స్థలికి చేరుకొని పక్కకు ఒరిగిన భవనంలో ఉన్న వారితో పాటు చుట్టు ప్రక్కల భవనాల్లో నివాసం ఉంటున్న వారిని సైతం ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతానికి తరలిస్తున్నారు. గచ్చిబౌలిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... శేరిలింగంపల్లి మండల పరిధిలోని గచ్చిబౌలి సిద్ధిఖ్‌నగర్‌లో గల రోడ్డు నెంబరు 1లో కల్వకుల్ల శ్రీను అనే వ్యక్తి 200 గజాల స్థలంలో భారీ బహుళ అంతస్థుల నిర్మాణానికి పనులు చేపట్టాడు. పనుల్లో భాగంగా గత రెండు రోజులుగా సెల్లార్ తవ్వకం పనులు చేపట్టాడు. కాగా ఎటువంటి సెట్‌బ్యాక్ లేకుండా, నిర్లక్ష్యంగా సెల్లార్ తవ్వకం పనులు చేపట్టడంతో ఈ స్థలానికి పక్కనే ఉన్న ప్లాట్ నెంబరు 1639లోని లక్ష్మణ్ అనే వ్యక్తికి చెందిన 5 అంతస్థుల భవనం పిల్లర్లు బయటకు వచ్చాయి. ఎటువంటి రక్షణ గోడలు లేకుండా పక్క భవనానికి ఆనుకొని తవ్వకాలు చేపట్టడంతో మట్టి కుంగి పిల్లర్లు దెబ్బతినడంతో ఐదంతస్థుల భవనం మంగళవారం ఒక్కసారిగా పక్కకు ఒరిగిపోయింది. భవనంలో ఉన్న వారు ఒక్కసారిగా ఆహాకారాలతో భవనం నుంచి బయటకు రాగా, స్థానికులు వెంటనే విషయాన్ని పోలీసులకు, జీహెచ్ఎంసీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలికి చేరుకున్న జీహెచ్ఎంసీ డిఆర్ఎఫ్ టీమ్, హైడ్రా సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు.

# రేపు మంత్రులతో డిప్యూటీ సిఎం భట్టి ముఖాముఖీ

**హైదరాబాద్ నవంబరు 19, ప్రభాతవార్త:** గాంధీభవన్ ఇందిరాభవన్‌లో మంత్రులతో ముఖాముఖీ కార్యక్రమంలో గురువారం డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొంటారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మంత్రులతో ముఖాముఖీ ఉం టుంది. అనంతరం మధ్యాహ్నం 3 గంటల నుంచి టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం ఉంటుంది. బుధవారం జరగాల్సిన మంత్రులతో ముఖాముఖీ సేవాదల్ కార్యక్రమం ఉన్నందున గురువారానికి వాయిదా వేశారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ జిఓ రద్దు

## సెక్షన్ 10ఎ ప్రకారం తీసుకొచ్చిన జిఓ 16ను కొట్టేసిన హైకోర్టు

## ఇప్పటివరకు రెగ్యులరైజ్ అయిన ఉద్యోగులను తొలగించొద్దు

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, నవంబరు 19, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసింది. సెక్షన్10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను హైకోర్టు కొట్టేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ లెక్చరర్లను గత ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ కొందరు నిరుద్యోగులు హైకోర్టులో పిటిషన్లను దాఖలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది సుప్రీంకోర్టు తీర్పులకు విరుద్ధమని పిటీషనర్ల తరఫు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు. జీవో 16 ద్వారా రాష్ట్రంలో సుమారు 5000 మందికి పైగా కాంట్రాక్టు లెక్చరర్లను గత ప్రభుత్వం క్రమబద్ధీకరించిన విషయం తెలిసిందే. మంగళవారం హైకోర్టులో నిరుద్యోగులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన హైకోర్టు.. ఉద్యోగుల క్రమబద్ధీకరణ కోసం తీసుకొచ్చిన సెక్షన్ 10ఏ రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు స్పష్టం చేస్తూ.. జీవోను రద్దు చేసింది. అయితే ఇప్పటికే రెగ్యులరైజ్ చేసిన ఉద్యోగులను తొలగించవద్దని హైకోర్టు తన తీర్పులో స్పష్టం చేసింది. ఇకపై రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఇప్పటి నుంచి భర్తీ చేసే ఉద్యోగాలన్నీ చట్టప్రకారం చేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఇకపై నోటిఫికేషన్ల ద్వారానే ప్రభుత్వం ఉద్యోగాలను భర్తీ చేయాలని కోర్టు రాష్ట్ర సర్కార్‌ని ఆదేశించింది. రాష్ట్రంలో సుమారు 40 విభాగాల్లో ఉన్న 5,544 మంది కాంట్రాక్టు ఉద్యోగులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు ఉండగా వారిలో 184 మంది ఒకేషనల్ జూనియర్ లెక్చరర్లు ఉన్నారు. 390 మంది పాలిటెక్నిక్ కాలేజీ లెక్చరర్లు, 270 మంది డిగ్రీ లెక్చరర్లు ఉన్నారు. వారు కాకుండా సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలో 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు కూడా రెగ్యులరైజ్ అయిన వారిలో ఉన్నారు.

**కోర్టు తీర్పుపై టిజిఎల్ఎ హర్షం**

రాష్ట్రంలో గత 24 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కాంట్రాక్టు లెక్చరర్లుగా పని చేస్తూ గత సంవత్సరంలో రెగ్యులరైజ్ అయిన తమకు అనుకూలంగా హైకోర్టు తీర్పు రావడం సంతోషకరమని తెలంగాణ గజిటెడ్ లెక్చరర్ల సంఘం(టీజీఎల్ఏ) రాష్ట్ర అధ్యక్షులు కనకచంద్రం అన్నారు . నిరుద్యోగ సంఘాల పేరుతో పలువురు రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించారన్నారు. తమ కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వం తమను రెగ్యులరైజ్ చేయడం పట్ల న్యాయస్థానం తమకు అనుకూలంగా తీర్పునిచ్చిందన్నారు. అందుకు సహకరించిన ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవ్యాలు తెలిపారు.

